# నారాయణాస్త్రం-కరోనా వైరస్

మహాభారత యుద్ధంలో తన తండ్రి ద్రోణాచార్య చంపబడినప్పుడు అశ్వత్థామకు చాలా కోపం వచ్చింది. అతను చాలా భయంకర ఆయుధమైన "నారాయణ అస్త్రాన్ని" పాండవ సైన్యం మీద వదిలివేసాడు. అప్పుడు శ్రీ కృష్ణుడు ఇలా అన్నాడు.... ఎవ్వరూ కూడా "నారాయణ అస్త్రానికి" ప్రతీకారం తీర్చుకోలేరు. ఇది మనల్ని మన సేనల్ని అనారోగ్య లక్షణాలను సృష్టించి కాల్చడానికి వదిలిన అస్త్రం... మరియు చేతిలో ఆయుధాలు ఉన్నవారిని వెంటనే నాశనం చేయడానికి ప్రయత్నిస్తుంది....

శ్రీ కృష్ణుడు సైన్యాన్ని తమ ఆయుధాలను విడిచిపెట్టి, చేతులు నిశ్శబ్దంగా ముడుచుకొని, ఆ అస్త్రానికి సంపూర్ణంగా సరెండర్ అవ్వమని ఆదేశించాడు. మరియు యుద్ధం యొక్క ఆలోచనను కూడా మనస్సులోకి తీసుకురావద్దు, అది వారిని కూడా నాశనం చేస్తుంది అని హెచ్చరించాడు. "నారాయణ అస్త్రమ్" సమయం ముగిసినప్పుడు నెమ్మదిగా శాంతించింది....ఈ విధంగా, పాండవ సైన్యం రక్షించబడింది.

ఈ కథ మనకు ఒక నీతిని బోధిస్తుంది....ప్రతిచోటా యుద్ధం విజయవంతం కాదు. ప్రకృతి కోపాన్ని నివారించడానికి, మనం కూడా అన్ని పనులను కొంతకాలం వదిలి, నిశ్శబ్దంగా ఉండి, స్వచ్ఛమైన మనసుతో, సంపూర్ణంగా కరోనా వైరస్ కు సరెండర్ అవ్వాలి. అప్పుడే మనం దానిని తట్టుకోగలుగుతాము. కనుక శ్రీ కృష్ణ భగవానుడు చెప్పిన పరిహారాన్ని మనమందరం ఆచరించి తరిద్దాం.

కనుక కరోనా వైరస్‌ను మహమ్మారిగా చూసే స్థితి నుంచి కరోనా దేవతాగా, నారాయణాస్త్రంగా చూసే స్థితికి మనం చేరాలి. నేను ఇదే విధంగా 2004 నుంచి అన్ని రకాల శారీరక మానసిక సమస్యలకు సరెండర్ అయ్యి, మందులు వాడకుండా నాకు నేనే అన్నింటినీ తగ్గించుకున్నాను. పూర్తి వివరాల కోసం ఈ లింక్ ను క్లిక్ చేయండి: http://darmam.com/important-topics.html